# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) ఆదివారం28 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## జర్నలిస్టుల పై దాడులు చేస్తే సహించేది లేదు



### సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ రావడం పై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పందించారు.జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసిన బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అది పాలక పక్షమైన, ప్రతిపక్షమైన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇక నుంచి జర్నలిస్టులపై దాడులు చేసే వారికి శిక్షలు కఠినతరం చేస్తామని జర్నలిస్టు సంఘాలకు హామీ ఇచ్చిన సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్.

## పాతబస్తీ కి మెట్రో రైలు తెస్తా..

### అక్బరుద్దీన్ ఓవైసీ కీ ఉపముఖ్యమంత్రి పదవి ఆఫర్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణ గుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లా డుతూ.. అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని వ్యాఖ్యానిం చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి.. దగ్గరుండి నామినే షన్ వేయిస్తానని..గెలిపించి ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు.కాగా,అంతకు ముందు ఎంఐఎం అక్బరుద్దీన్ అసెంబ్లీలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రాంతానికి మెట్రో రైలును విస్తరించాలని డిమాండ్ చేశారు. తమతో తొమ్మిదేళ్ల పాటు కలిసి ఉన్న కేటీఆర్ తెస్తున్నాం.. తెస్తున్నాం అంటూ కాలయాపన చేశారు తప్పా ఏనాడూ ముందడుగు వేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో మెట్రో హైదరాబాద్‌కు మెట్రో కావాలని తానే డిమాండ్ చేసినట్లు గుర్తుచేశారు. దీని కోసం ఆనాడు ముఖ్య మంత్రితో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు.చివరకు పోరాడి తీసుకొచ్చా మని.. కానీ, నా ప్రాంతం లోనే ఇప్పుడు మెట్రో సేవలు లేవు అని.. ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదు అని అన్నారు.దీనిపై రేవంత్ మాట్లాడుతూ, పాతబస్తీ మెట్రో నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపు తున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు గత ప్రభుత్వం టెండర్లు పిలిచిందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ సంస్థల భూముల ధరలను పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో రైలు ప్రతిపాదించా రన్నారు.ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రి క్ట్ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మంచి రోడ్లు ఉన్నాయన్నా రు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీకి మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడతా మన్నారు...

## హైదరాబాద్ లో రెండు రోజులు వైన్సులు బంద్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




హైదరాబాద్ లో బోనాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అత్యంత వైభవంగా జరుపుకుంటున్న బోనాల పండుగ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవకతవకలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు వైన్సులు మూసి వేయాలని నిర్ణయించారు.

మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హొటళ్లు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎల్లుండి అంటే జూలై 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు అన్ని వైన్ షాపులు మూతపడనున్నాయి.

## అసెంబ్లీలో తొడగొట్టిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



అసెంబ్లీ, పార్లమెంట్లో ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య మాటల యుద్ధం జరగడం కామన్. ప్రజా సమస్యలపై చర్చిస్తూ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటారు. క్రమంలోనే కొందరు కోపాన్ని లేదా సంతోషాన్ని ఆపుకోలేక వినూత్న ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా తెలంగాణ అసెంబ్లీలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వాన్ని పడగొడుతామని పదే పదే బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని..దమ్ముంటే కూల్చేయండి అంటూ తొడగొట్టి మరీ రామ్మోహన్ రెడ్డి బీఆర్ఎస్ నేతలకు సవాల్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పటికైనా తమ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అంతకుముందు హరీష్ రావు, కోమటిరెడ్డి మధ్య సైతం మాటల యుద్ధం నడిచింది. ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు సైతం చేసుకున్నారు.

## మమతా బెనర్జీకి స్టాలిన్ మద్దతు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మద్దతు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిని నీతి ఆయోగ్ సమావేశంలో తాను ప్రసంగిస్తుండగానే మైక్ కట్ చేసినట్లు దీదీ ఆరోపించారు.

కాగా.. దీనిపైనే సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్టాలిన్ స్పందించారు. మమతా మైక్ కట్ చేయడం కో ఆపరేటివ్ ఫెడరలిజమా అని ప్రశ్నించారు. కో ఆపరేటివ్ ఫెడరలిజం మనుగడ సాధించాలంటే చర్చలు అవసరం అని అన్నారు. ముఖ్యమంత్రి పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? అని అడిగారు. ప్రతిపక్షాలు కూడా ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని గుర్తించాలని హితవు పలికారు. ప్రతిపక్షాలను శత్రువులుగా భావించవద్దని కేంద్రంలోని బీజేపీ అర్థం చేసుకోవాలని అన్నారు.

## అసెంబ్లీలో మాటల యుద్ధం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా జరుగుతున్నాయి. బడ్జెట్పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్రావు, అధికార సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, బడ్జెట్లో జరిపిన కేటాయింపులకు పొంతన లేదని హరీశ్రావు విమర్శించారు. బడ్జెట్లో అంకెల గారడీ చేశారని ధ్వజమెత్తారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకుంటూ.. ప్రతిపక్ష నేత కేసీఆర్ బడ్జెట్పై మాట్లాడతారని తాము ఎదురు చూశామని, తాను ముందుగానే అసెంబ్లీకి వచ్చి కూర్చున్నానని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చీల్చి చెండారతారని అనుకున్నామన్నారు.కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీశ్రావు కౌంటర్ ఇచ్చారు. కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్ మాట్లాడుతున్నారని, భట్టి బడ్జెట్ అంకెల గారడీ ఆయనకు అర్థం కాలేదని అన్నారు. వెంటనే కోమటిరెడ్డి లేచి హరీశ్రావుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. హరీశ్రావుకు అకారం పెరిగింది కానీ నాలెడ్జ్ లేదని, కేసీఆర్ కేబినెట్లో హరీశ్రరావు డమ్మీ మంత్రి అంటూ ధ్వజమెత్తారు. బడ్జెట్పై మాట్లాడకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామన్నారు, కట్టించారా? దళితుడిని సీఎం చేస్తామని మోసం చేశారని దుయ్యబట్టారు.

## ఎందుకు ధర్నాకు సంఘీభావం ప్రకటించాలి పీసీసీ చీఫ్ షర్మిల

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



మాజీ సీఎం వైఎస్ జగన్పై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. ఢిల్లీలో జగన్ చేస్తున్న ధర్నాకు ఎందుకు మద్దతు ఇవ్వాలని ప్రశ్నించారు.జగన్ అక్రమంగా బీజేపీతో పొత్తు పెట్టుకున్నారని.. గత ఐదేళ్లలో ప్రత్యేక హొదాను తాకట్టు పెట్టారని ట్వీట్టర్ వేదికగా మండిపడ్డారు.ఢిల్లీలో తాను చేస్తున్న ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు జగన్ కోరగా.. తాము ఎందుకు ధర్నాకు సంఘీభావం ప్రకటించాలి పీసీసీ చీఫ్ షర్మిల ప్రశ్నించారు. తన పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే జగన్ ధర్నా చేస్తున్నారని.. తనను తాను కాపాడుకోవడం కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టు పెట్టారని ఫైరయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలంటున్న జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలి..? పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా..? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా..? 5 ఏళ్లుబీజేపితో అక్రమ సంబంధం పెట్టుకుని, విభజన హక్కులను, ప్రత్యేక హొదాను బీజేపీకి తాకట్టు పెట్టి.. ఆఖరుకి మణిపూర్ ఘటనపై నోరెత్తని మీకు.. ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకు రావడం విడ్డూరం.

## జమ్మికుంట 19వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి మొక్కల పంపిణీ..



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఈరోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో 19 వార్డులో దేశిని స్వప్నకోటి వైస్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో పువ్వుల మొక్కలు పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి అవి పెరిగి పెద్దవయ్యే వరకు కాపాడాలి ఆ చెట్లే మనకు ఆక్సిజన్ ఇచ్చి కాపాడతాయని ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ ఆర్పి సుజన నాయకులు ఉడత వెంకటేష్ ఆడేపు దేవరాజ్ రామచంద్రం వెంకటేశ్వర్లు అలీ రజియా మైరు జాఫర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఏమైనా ఇంజినీరా ?

## కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ ఫైర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ కాళేశ్వరం ఎందుకు వెళ్లారని, ఆయన ఏమైనా ఇంజినీరా అని కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ ప్రశ్నించారు.కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని స్టోరేజీ చేస్తే ప్రమాదమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టంగా చెప్పినట్లు తెలిపారు.అయినా నీటిని స్టోర్ చేయాలని కేటీఆర్ చెబుతున్నారని.. లక్షల మంది జల ప్రళయంలో చనిపోవాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు రాజకీయంగా బీఆర్ఎస్ ను బొందపెట్టినా వాళ్లకు ఇంకా బుద్ధిరాలేదని ధ్వజమెత్తారు. హరీశ్ మేధావి కాబట్టే కేటీఆర్ చేపట్టిన టూర్ కు ఆయన దూరంగా ఉన్నారని చెప్పారు. ఇరిగేషన్ మాజీ మంత్రిగా ఆయనకు అందులో జరిగిన తప్పులన్ని తెలుసన్నారు. తెలంగాణకు ఇంకా కేసీఆర్ కుటుంబ శని వదల్లేదని, అందుకే బీఆర్ఎస్ తెగులును భూస్థాపితం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని కాంగ్రెస్ నేత అంతటి మల్లేష్ పేర్కొన్నారు.

## మెదడువాపు నివారణకు టీకాలు

తప్పనిసరిగా వేయించాలని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం మంగ పిలుపు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- చిన్న పిల్లలకు మెదడువాపు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ముందస్తుగా టీకాలు వేయిస్తుందని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం మంగ పేర్కొన్నారు.ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శు క్రవారం, శనివారం వాజపేయి నగర్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాజపేయి నగర్ ప్రాథమిక పాఠశాలల్లో 160 మంది విద్యార్థులకు టీకాలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో ముందుగా రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలో ఈ వ్యాక్సినేషన్ ప్రారంభమైందన్నారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.తేదీల వారీగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేస్తారన్నారు. గురువారం నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు మెదడువాపు వ్యాధి నివారణ కోసం జేఈ టీకా ఇస్తామన్నారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. వైద్యులు, సిబ్బంది విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామలింగ రెడ్డి,ఏఎన్ఎం అమృతమ్మ, ఆశలు వర్కర్లు ఝాన్సీ,జ్యోతి,స్వరూప,సరిత, యకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రావి అకుపై అమ్మవారు ....

మనోహరాబాద్ 27జూలై(ప్రజా గొంతుక)



ఆషాఢ మాసంలో జరిగే తెలంగాణ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మెదక్ జిల్లా మనోహరాబాద్ కు చెందిన బ్రహ్మచారి అనే కళాకారుడు అమ్మవారి అద్భుత కళారూపాన్ని రావి ఆకుపై చిత్రించాడు.గతంలో అనేక దేవతా,నాయకుల చిత్రాలను రూపొందించాడు.తన కళలతో అనేక మంది మన్ననలు పొందుతున్నాడు.ప్రజందరికి అమ్మ వారి కృపాకటాక్షాలు ఉండాలని వారు కోరారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.....ఆసిఫ్



మనోహరాబాద్ 27జూలై(ప్రజా గొంతుక)

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ కోరారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో శనివారం కార్మికులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,జీవో నెంబర్ 51ని సవరించాలని,జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారిగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు సవరించి పెర్మనెంట్ చేయాలన్నారు.అసెంబ్లీ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంజయ్య,స్వామి,బాలామణి,శోభ,సునీత,నవనీత,తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల రమాదేవి మృతిపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి ....

దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్...?
ప్రజా గుంతక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం




ఈ రోజు బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ మాట్లాడుతూ వావిలాల రమాదేవి హన్మకొండలోని ఇస్లామియా కళాశాల లో ఇంటర్ మొదటి సంత్సరం చదువుతున్న మైనర్ అమ్మాయిని గుర్రెవుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంచర్ల ముత్తయ్య కుమారుడు కొంచర్ల ప్రశాంత్ వయసు 25 సంత్సరాలుగల ప్రశాంత్ మైనర్ అమ్మాయినీపెండ్లి చేసుకుంటాను అనినమ్మించి కళాశాల నుండి 2023 పీబ్రవరి 9 తారీకు రోజున గుర్రెవుల గ్రామానికి చెందిన ప్రశాంత్ మైనర్ అమ్మాయి రమాదేవిని ప్రేమ పేరుతో లోబర్చుకొని కొంచర్ల ముత్తయ్య కుమార్డు గుర్రెవుల తీసుకొచ్చి 4 రోజులుకాపురం చేసిన తర్వాత మా తల్లి తండ్రులు కట్నం లేకుంటే నిన్ను వద్దుఅంటూ ప్రశాంత్ కుటుంబ సభ్యులు చిత్ర హించాలు పెట్టుకుంటూ రమాదేవి అమ్మ నాన్న లు లేని సమయం లో స్వంత గ్రామమైన తుపాకులగూడెం ఇంటికి తీసుకొచ్చిఉరిపెట్టారని దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ అన్నారు వావిలాల రమాదేవి మృతి పై అమ్మ నాన్న లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినపట్టించు కోకపోవడంతోనే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చెయ్యడం జరిగింది అని అన్నారు ఇప్పటికైనా మాజీ సర్పంచ్ కొంచర్ల ముత్తయ్య ఫ్యామిలీ పైనా అర కట్నం వేధింపుల కింద కుటుంబసభ్యుల పై కేసు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలని వావిలాల జనార్దన్ అన్నారు ఈ సమావేశం లో అమ్మాయి అన్న వావిలాల సారయ్య బీజేపీ కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు పలుక గంగ వాసం పల్లి సతీష్ యం ఆర్ పి ఎస్ అధ్యక్షులు కన్నాయిగూడెం చిలివేరు రమేష్ కర్నె గణష్ రాధిక వినోద తదితరులు పాల్గొన్నారు

## పెద్దపులి నాగారం గ్రామంలో చింతల సవారి వేడుకలు ఘనంగా జరిగాయి



మహిమగల పిరు చింతల సవారి
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో చింతల సవారి %ఒ% అనగా యొక్క పీర్ల పండుగను రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు చిన్నలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం అలాగే చింతల సవారికి పెద్ద ఎత్తున మొక్కలు సమర్పించుకోవడం జరుగుతుంది ఈ యొక్క చింతల సవారికి మొక్కినట్లయితే ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరుతాయి అని పూర్వకాలం నుంచి కొనసాగుతూ వస్తుంది అదేవిధంగా ఇప్పటికీ ఆచారం కొనసాగుతూనే ఉంది సవారికి కుడుకలు, కట్టడం దట్టీలు కప్పడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఏవైతే మొక్కుకుంటారో అన్ని కూడా చింతల సవారికి భక్తులు సమర్పించుకోవడం ఆనవైతిగా వస్తుంది

## డిప్యూటీ మేయర్ కు ఆహ్వానాలు...



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం నిజాంపేట్, ప్రగతి నగర్ కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను కలిసి పలు ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు.

## తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి




తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి
ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ షాద్ నగర్ కార్యదర్శి
ప్రజా గొంతుక /జులై 27/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ అన్నారు. ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మని ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వం కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం దారుణం అన్నారు. యూనివర్శిటీలు అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు, రీయంబర్స్ గురించి ప్రస్థావన లేదని ఆయన విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ గురకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలకు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు విద్యా దారిద్ర్యానికి దారి తీస్తుందని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## జూలై 29న ఢిల్లీలో మహిళా కాంగ్రెస్ ధర్నా



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- మహిళలకు మోదీ సర్కార్ ఆర్థిక చేయూతనివ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం బిల్లులు పాస్ చేసినా వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఈ నెల 29న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయనున్నట్లు వెల్లడించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పోరాడుతుందని ఆమె చెప్పారు. ఢిల్లీలో చేపట్టే ఆందోళనకు రాష్ట్రంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి పిలుపునిచ్చారు.

# రెవిన్యూ డివిజన్ బస్ డిపో ప్రారంభించక పోతే కాంగ్రెస్ నాయకులే బాధ్యత

డాక్టర్ జాడి రామరాజు నేత...
ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్//వెంకటాపురం



జులై 27 శనివారం రోజున భారతీయజనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత ఏటూరునాగారం మండల కేంద్రం లో మాట్లాడుతూ నాటి తెరాస పార్టీ నేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు ఏటూరునాగారం బస్ డిపో రెవిన్యూ డివిజన్ గెలుస్తే చేస్తామని చెప్పే నాయకులు గెలిచినా తర్వాత కానీ ఓట్లు అయ్యిపోయాక ఏ రోజైన ఏజెన్సీ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ %a% బస్ డిపో గురించి మాట్లాడిన చరిత్ర ఉన్నదా అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఆలోచించండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఇప్పుడు స్థానిక ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు పొందడం కొసం రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ లేక పోతే ఆర్ టి సి యం డి ని కలిచినట్టు లేక రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి రెవిన్యూ డివిజన్ఇంప్లమెంటేషన్ చెయ్యమని కోరింది అని కాంగ్రెస్ నాయకులు వాట్సాప్ లో ప్రచారం చెయ్యడానికి సిద్ధంగా ఉంటారనేది ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు గమనించాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా ఉమ్మడి అధ్రప్రదేశ్ లో కానీ నేటి తెలంగాణ లో నైనా ఈ ప్రాంతంలో ఆదివాసీ దళిత బహుజన ప్రజలు ఓట్లేస్తే గెలిచి ఎమ్మెల్యే అయ్యారు నేడుఈ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఓట్లు వేస్తే గెలిచి మంత్రిగా భాద్యతలు స్వీకరిస్తున్నా మంత్రికిపక్క రాష్టం నుండి వచ్చిన గొట్టే కోయలు బాగుండాలి వాళ్ళ పిల్లలు బాగుండాలి వాళ్ళు కొట్టుకొని సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు గొట్టేకోయాలకు రాకుండ గూడెంలలో తిరుగండి అని డాక్టర్లకుఆదేశాలు జరిచేసిన మంత్రి కి ములుగు నియోజకవర్గం నుండి నిన్ను నాయకురాలు చేసిన ఆదివాసీలు దళిత బహుజన వర్గాల ప్రజలకు ఏమైనా పర్వాలేదు అన్నట్టు మాట్లాడుతూ ఉన్నా మంత్రికి ఈ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు అవసరం లేదాఅన్నారు

## నందుపల్లి గ్రామంలో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు



కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ ఏకైక పండుగ పీర్ల పండుగ
ప్రజా గొంతుక//మహేశ్వరం//జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో హిందువులు మరియు ముస్లింలు ఐకమత్యంగా కలిసి పీర్ల పండుగను పెద్ద ఎత్తున చిన్నారులు పెద్దలు కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ లు అందజేత



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 27

శుక్రవారం రోజున మంథని మున్సిపల్ పరిధిలో వర్షాల కారణంగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్ల వారికీ, ఇంటిలోకి నీరు చేరి ఇబ్బంది పడేవారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో డిస్ట్రిక్ ప్రెసిడెంటు మరియు ఛైర్మెన్ కావేటి రాజగోపాల్ ఆదేశాల మేరకు తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ ఇవ్వడం జరిగింది . మంథని మున్సిపల్ పరిది లోని కుంట సమ్మక్క, సందీప్, సుధాకర్, లచయ్య, సుగుణ లకు యివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తుము రవీందర్, మంథని కాంస్టెన్సీ అద్యక్షులు మెడగోని వెంకటేష్, మెంబెర్స్ పోతరవేని క్రాంతి కుమార్, రాపర్తి అఖిల్, బిట్టు, సబ్బని సమ్మయ్య లు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ దినోత్సవాము



వలిగొండ జులై 27 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో.పర్యావరణ ప్రాముఖ్యత ను తెలియచేస్తూ విద్యార్థులు పుర వీధులమీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం. థామస్ అబ్రహం మాట్లాడుతూప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే మన మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ప్రతి ఒక్కరూ ఒక మొక్క చెట్లను నాటి పెంచాలని అడవులను సంరక్షించి ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని పిలుపునిచ్చారు మన సహజ వనరులను కాపాడుకోవడం మరియు పర్యావరణాన్ని భవిష్యత్తు తరాల కోసం రక్షించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులుజరిన్ , మను, పీటర్ , రమేష్ , జనార్దన్ , శాంద్ర , తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అత్యధిక బడ్జెట్ కేటాయించడంతో సంతోషం వ్యక్తం చేసిన మైనార్టీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



అసెంబ్లీ సమావేశాల్లో 2024 2025 బడ్జెట్ లో ఉప ముఖ్యమంత్రి 3003 కోట్ల రూపాయలు మైనార్టీలకు కేటాయించడం పట్ల డిండి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గత పాలకులు ముస్లిం మైనార్టీలకు ఓటు బ్యాంకుగా వాడుకోవడం వలన మైనార్టీలకు చాలా అన్యాయం జరిగిందని అన్నారు.ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ఎంతోమంది నిరుపేద ముస్లిం యువకులు ఉద్యోగాలు పొందారని అన్నారు పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు నాటి నుండి నేటి వరకు ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని జన్మలో మరిచిపోలేని వ్యక్తి అని అన్నారు ఈనాటి తెలంగాణ యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సమావేశాల్లో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కొరకు 3003 కోట్లు కేటాయించడం పట్ల దేవరకొండ నియోజకవర్గ డిండి ముస్లిం మైనారిటీలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి,నల్లగొండ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి బడ్జెట్ లో మైనార్టీలకు అత్యధికంగా బడ్జెట్ కేటాయించడంతో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా చిరు వ్యాపారస్తులకు రుణాలు పొందడానికి ఎంతో అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు షేక్ ఉమర్, మహమ్మద్ ఖయ్యుం,బాబా, అవేజ్,ఫాసీన్,యాసీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
భద్రాచలం వద్ద ప్రస్తుత గోదావరి నీటిమట్టం53

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద ఇప్పటికే గత రాత్రి రెండో ప్రమాద ప్రమాద హెచ్చరిక జారీ అయిన విషయం అందరికీ విదితమే, కాగ గత మూడు రోజులుగా భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించిన అధికారులు. ఈరోజు మూడో ప్రమాద హెచ్చరిక జారి చేసిన అధికారులు 53 అడుగులు దాటిన గోదావరి.పై నుండి వచ్చి చేరే వరద బట్టి వరద యొక్క పూర్తి వివరాలు వెల్లడించనున్న అధికారులు.

## బాలికలు విద్యలో రాణిస్తూ లక్ష్యాన్ని చేరుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బాలికలు విద్యలోనే కాక అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ హర్ష అన్నారు.జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో చౌటుప్పల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా క్రీడా వస్తువులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవనితో కలిసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష మాట్లాడుతూ.. బాలికలు అని రంగాలలో ముందు వుండాలని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాలికలు విద్యలో రాణిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో కేజీబీవీ స్పెషలాఫీసర్ కంది భవాని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష , భార్గవి,మనీషా, సుమలత,పుష్ప,పాఠశాల విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శనివారం రోజున వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో సుమారు 200 మొక్కలను జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులచే ఎకో క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎకో క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్ గా పదవ తరగతి విద్యార్థి డి ప్రవీణ్ఎన్నుకోవడం జరిగింది .ఎకో క్లబ్ మెంబర్లుగా ప్రవస్తి. అవినాష్ లక్ష్మీ ప్రసన్న సుదీప్. మణిదీప్ .అంకిత, శ్రీరాం .రేవతి. సిరినిత .తాజ్ బాబా, సూర్యతేజ ఉషశ్రీ లను ఎన్నుకోవడం జరిగింది వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ కె. శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రధమ బహుమతి బి వంశీకి మరియు ద్వితీయ బహుమతి వేదశ్రీలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి..

2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను అడ్డగించిన సిపిఎం నాయకులు రైతులు..



వలిగొండ మండల కేంద్రంలో.శనివారం రోజున సిపిఎం 'పోరుబాటలో' భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా గౌరెల్లి- భద్రాచలం భూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సిపిఎం నాయకులు రైతులతో కలిసి అడ్డుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ మండల పరిధిలోని గౌరెల్లి- భద్రాచలం మరియు ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో అనేకమంది పేదల,చిన్న సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి ఇచ్చే పరిహారం కేవలం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఇవ్వడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే బహిరంగ మార్కెట్లో భూములకున్న విలువను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతులను విడదీస్తూ వారిని ఐక్యం కాకుండా ఒకేసారి నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించకుండా కేవలం రెండు,మూడు గ్రామాలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారిని మోసం చేస్తుందని రైతులందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఒక గ్రామంలో ఉన్న భూములకు ఒకే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ధర లేదని దీనివల్ల ఒకే గ్రామంలో రైతులు రెండు మూడు రకాల పరిహారాన్ని అందుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి బహిరంగ మార్కెట్ ధర ప్రకారం మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు లేదా ప్రభుత్వం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ భూమికి,భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా ముంచే ఈ చర్యలను వెంటనే మానుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు నిర్వాసితుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం చీర్క శ్రీశైలం రెడ్డి కలకూరి రామచందర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వాకిటి వెంకటరెడ్డి,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్,కల్యారి ముత్యాలు,భీమనబోయిన జంగయ్య, నాయకులు దొడ్డి బిక్షపతి,దయ్యాల సత్యరాములు,కొమ్ము స్వామి,వేముల నాగరాజు, కందకట్ల సాయి రెడ్డి, బందారపు ధనంజయ, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, నారి రామస్వామి,వేముల లక్ష్మయ్య,ఉంద్రాటి పాపయ్య,ఆలకుంట్ల నరసింహ,మారబోయిన ముత్యాలు,పోలేపల్లి పెద్ద స్వామి, సలిగంజి మురళీకృష్ణ,ఇమ్రాన్,రైతులు, నిర్వాసితులు పాల్గొన్నారు

# మీ సేవ కేంద్రాల్లో నిలువు దోపిడీ

ధ్రువీకరణ పత్రాల కోసం అధిక వసూళ్లుఅర్జీదారుల దరఖాస్తులకు రశీదు ఇవ్వని నిర్వహకులు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.సురేష్ మౌర్య

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 27



పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో మంథని పట్టణ కేంద్రం లో ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ-సేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా తమకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకునేందుకు మీ-సేవ కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే .ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండాల్సిన మీ-సేవ కేంద్రాలు అక్రమ వసూళ్లకు వేదికగా మారాయి. ప్రభుత్వ కార్యాలయంలో అవినీతిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాలు మరింత అవినీతి కూపంగా మారాయి. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరను మీ-సేవ కేంద్ర నిర్వాహకులు వసూలు చేస్తూ ప్రజల జేబులు లూటీ చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు జిరాక్స్ లు, స్కానింగ్ ల పేరుతో అందినకాడికి దండుకుంటున్నారు. మరోవైపు పనిపై వచ్చిన ప్రజలు మీసేవా కేంద్రాల్లో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.దరఖాస్తుదారులు పలు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా ఆన్లైన్లో నమోదు తర్వాత అట్టి సర్టిఫికెట్లను సంబంధించిన రసీదు ఇవ్వాల్సి ఉండగా కూడా ఇవ్వకుండా వారం సమయం పడుతుందని పేరు చెబితే చాలు ఇస్తామని చెపుతుండటం గమనార్హం .మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు డబ్బులను బహిరంగంగానే ఎలాంటి జంకు లేకుండా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం,ఈడబ్ల్యూఎస్, ఓబీసీ తదితర ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. కానీ మీ-సేవ కేంద్రలలో ఈ సర్టిఫికెట్లకు ఒక్కోదానికి బహిరంగంగానే రూ.100 నుంచి రూ.150 దాకా వసూలు చేస్తున్నారు. ఇదే కాకుండా ఈసీ, బర్త్, డెత్ సర్టిఫికెట్, మ్యుటేషన్, రైతుల పొలాలకు సంబంధించిన పలు రకాల సర్వీసులకు రెట్టింపు ధర కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లు అన్ని బహిరంగంగానే జరుగుతున్నా అధికారులకు మాత్రం కనిపించడం లేదు సంబంధిత అధికారులు మాముళ్లు దండుకుంటూ మీ-సేవా కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు తహసీల్దార్ కార్యాలయం కు కూత వేటు దూరంలో ఉన్న కేంద్రాలను పట్టించుకోకుండా నిర్వాహకులకు ఊతం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మీ -సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా సర్వీసులకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉంది అయితే స్పష్టమైన సమాచారంతో ధరల పట్టికన ఏర్పాటు చేయటం లేదు. అధికారులు స్పందించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న మీ-సేవా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

వృక్షాలు మానవ మనుగడకు జీవాధారం. కావున చెట్లను నాటండి వాటిని సంరక్షించి సమస్త జీవకోటి మనుగడకు జీవం పోయండి అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాలలో వృక్షరోపణ సప్తాహ కార్యక్రమం లో భాగంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మొక్కలు నాటి నాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అంటూ చెట్లను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్ తెలిపినారు. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి మరియు పూర్వ కార్యదర్శి శీల జయప్రకాష్ జన్మదిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవాల రెజిరెడ్డి కేతిపల్లి మాధవ రెడ్డి బాదం రమేష్ చందు పాల్గొన్నారు.

# ప్రకృతి సమతుల్యతకు ప్రతిక ఆషాడ బోనాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ప్రకృతి సమతుల్యతకు ప్రతీక అయిన ఆషాడ బోనాలను పురస్కరించుకొని ట్రినిటీ విద్యాసంస్థలు జరిపిన బోనాల పండుగలో విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యాసంస్థ ఇలాంటి తెలంగాణ సాంప్రదాయ పండుగలను నిర్వహించడం వలన విద్యార్థులకు ఆషాడ మాసంలో వచ్చే సూక్ష్మజీవుల వలన కలుగు ఇబ్బందులను నివారించడానికి పసుపు యాంటీబయోటిక్ గా వాడుతారని అది శరీరానికి రాసుకోవడం వలన సూక్ష్మజీవుల నిర్మూలన కలుగుతుందని, వేపాకు వాడడం వలన క్రిమి కీటకాలు నశిస్తాయని ఊరి బయట ఉండే దేవత మూర్తులకు బోనం( అనగా పసుపు కలిపిన అన్నం) సమర్పించడం వలన ఆ అన్నాన్ని క్రిమి కీటకాలు ఆకర్షించి ఊరి బయటకు వెళ్తాయని నమ్మకంతో జరిగే పండుగలని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రథమ పౌరురాలు ,గాంధీ గ్లోబల్ మండల ప్రెసిడెంట్ వెన్ రెడ్డి సంధ్య, కార్పొరేటర్లు కాసర్ల మంజుల, అరుణ బాలకృష్ణ, విజయలక్ష్మి బాలరాజు ,శ్రీధర్ బాబు రామలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో డీజే బోనాల పాటలకు అనుగుణంగా ఆడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో బోనాలు ఎత్తుకొని అతి ఉత్సాహంగా 3000 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు ప్రారంభించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం ముఖ్యమంత్రి ని కలిసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రికి రిప్రజెంటేషన్ ఇచ్చిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా చౌటుప్పల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికిప్రభుత్వనియమాలు,మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని..అన్ని శాఖల డివిజన్కార్యాలయాలతోపాటు,రెవిన్యూడివిజన్,మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకుఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి కి తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రాన్ని మినహాయిస్తే ఏకైక రెవిన్యూ డివిజన్ గా చౌటుప్పల్ ప్రాంతం ఉన్నదన అన్ని కోర్టులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యుడీషరీ పొజిషన్లో ఉన్నదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి గుర్తు చేసిన శాసనసభ్యులు.వీటితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకి కావలసిన పెండింగ్ కేసులకు సంబంధించి చౌటుప్పల్ ప్రాంతంలోని ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.వెంటనే లా సెక్రెటరీకి ఫోన్ చేసి పరిశీలించమని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో.చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను,కోశాధికారి పడమటి జైపాల్రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజులతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ చెందిన 40 మంది అడ్వకేట్లు పాల్గొన్నారు.

# రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలియజేస్తున్న మహిళలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డ్ మారుతి నగర్ లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి లారీలు నడవడంతో రోడ్డుపై నడవడమే ఇబ్బందిగా మారిందని లారీలతో రోడ్లు ధ్వంసమై గుంటలుగా ఏర్పడి అడ్డం పడుతున్నామని కాలనివాసులు రోడ్డుపై ఉన్న వాటర్ లో నాట్లు వేసి లారీలను అడ్డుకొని బైఠాయించారు రైస్ నిలువ గోదాం పై చర్యలు తీసుకోవాలని గోదాం వలన లక్క పురుగులు వస్తున్నాయని మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని ఎవరి స్వార్ధానికి వారు వచ్చి పోతున్నారని స్థానిక కౌన్సిలర్ కూడా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు మారుతి నగర్ కి రోడ్లు లేవని మాకు వెంటనే రోడ్లు సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు.

# తాగునీటి సమస్యలను పరిష్కారించిన పంచాయతీ కార్యదర్శి..



ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామపంచాయతీకి నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్ గ్రామపంచాయతీలోని పర్యటించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో త్రాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలుసుకొని శనివారం త్రాగునీటి సమస్యలు పరిష్కారించడం జరిగింది.అనంతరం గ్రామంలో వర్షకాలం కాబట్టి ఎటుచూసిన పిచ్చి మొక్కలు వేపుగా పెరిగిపోవడంతో వాటీలో విష సర్పలు నివాసం ఉండడానికి అనుకూలంగా ఉంటుందని పిచ్చిమొక్కలను నివరించే క్రిమిసంహారక మందును పిచికారీ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...ఎన్నో రోజులుగా ఉన్నటువంటి త్రాగునీటి సమస్యలు పంచాయతీ కార్యదర్శిగా మీరు మా గ్రామానికి వచ్చిన వెంటనే పరిష్కారించడం ఎంతో సంతోషమని యూవజన సంఘాల నాయకులు,గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి గోపాల్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సున్నాల రాంచేంద్రీ,గుండు బాల్ రాజ్,పాల నర్సింలు,మేకల రమేష్,బంధయ్య,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి



మరికల్ రైతువేదిక వ్యవసాయ విస్తరణ అధికారి భావన

ప్రజాగొంతుక,చౌడాపూర్:

రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మరికల్ వ్యవసాయ విస్తరణ అధికారి భావన అన్నారు.మంగళవారం రోజున మండల పరిధి,మరికల్ గ్రామం లోని రైతులకు రైతు బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మరికల్ రైతు వేదికలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు జూన్ 28 తేదీ వరకు కొత్తగా పట్టపాసు బుక్ వచ్చిన వారు,గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు రైతు బీమాలో మార్పులు చేర్పులు ఆధార్ కార్డులు కానీ,నామిని చనిపోతే మార్పుల కొరకు మాత్రం చివరి తేదీ జూలై 30 వరకు అని తెలిపారు.14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యకాలంలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులన్నారు.రైతు బీమా కొరకు కావలసిన ధ్రువ పత్రాలు(1) దరఖాస్తు ఫారం(2) రైతు పట్టాదారు పాస్ బుక్ (3) రైతు ఆధార్ కార్డు జిరాక్స్ (4)నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో స్వయంగా తమ తమ క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తును అందజేయాలన్నారు.

# నీలమ్మ గారి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసిన-

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు
ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







శంషాబాద్ పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు అమ్మ నీలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఆమె పేరుతో అంబేద్కర్ విగ్రహం దగ్గర 2000 మంది కార్మికులకు ఉచిత భోజన ప్యాకెట్లు అందజేశారుఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొని కార్మికులకు అందజేశారు, ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మస్వరూపమని, ఎన్ని దానాలు చేసినా కానీ ఇంకా ఇంకా కావాలి అంటారు. అన్నదానంలో స్వీకరించిన వారు చాలు అని దీవిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు,లింగాల,అరుణ్,శైలేందర్, శ్రీను,చారి, ప్రశాంత్, రాజు, ఉదయ్, అంబటి సురేష్,శ్రీను మెరుగు సతీష్,బడుగు లింగం, రాజేష్,కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవకు గుర్తింపు గా నారీ శక్తి పురస్కారం అందుకున్న పాశం శ్యామల




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పాశం శ్యామల లింగారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సంఘాలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను హైదరాబాదులోని సుప్రభాత్ హబ్సిగూడ లో శ్రీ ప్రగతి ఫౌండేషన్ , వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ అవార్డు కార్యక్రమంలో బాగంగా నారి శక్తి పురస్కారం సినీ ప్రముఖులు దొరై స్వామి,సినీ హీరోయిన్ వాన్య అగర్వాల్, చిక్కడపల్లి సీఐ సీతయ్య,వి ఆర్ శ్రీనివాస రావు, మధుకర్ గౌడ్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాశం శ్యామల మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలు ఎన్ని అవకాశాలు కల్పిస్తున్న కూడా వాటిని వినియోగించుకోవడం మహిళలు వెనుకబడుతూనే ఉన్నారు అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు మా మహిళా సంఘాలు నిరంతరం వారికి చైతన్య పరచడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.మా సేవలకు గుర్తించి పురస్కారం అందించిన వల్లూరి ,ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ లకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా నా బాధ్యతలు నెరవేరుస్తనని తెలిపారు.

# ఉత్తమ సేవకు గుర్తింపు గా నారీ శక్తి పురస్కారం అందుకున్న తవిటి స్వప్న

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్(ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తవిటి స్వప్న వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సంఘాలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను హైదరాబాదులోని సుప్రభాత్ హబ్సిగూడ లో శ్రీ ప్రగతి ఫౌండేషన్ , వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ అవార్డు కార్యక్రమంలో బాగంగా నారి శక్తి పురస్కారం సినీ ప్రముఖులు దొరై స్వామి,సినీ హీరోయిన్ వాన్య అగర్వాల్, చిక్కడపల్లి సీఐ సీతయ్య,వి ఆర్ శ్రీనివాస రావు, మధుకర్ గౌడ్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తవిటి స్వప్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలు ఎన్ని అవకాశాలు కల్పిస్తున్న కూడా వాటిని వినియోగించుకోవడం మహిళలు వెనుకబడుతూనే ఉన్నారు అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు మా మహిళా సంఘాలు నిరంతరం వారికి చైతన్య పరచడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.మా సేవలకు గుర్తించి పురస్కారం అందించిన వల్లూరి ,ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ లకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా నా బాధ్యతలు నెరవేరుస్తనని తెలిపారు.




# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ, జూలై 27 : ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం చిత్తాపురం గ్రామంలో వలమాల కిష్టమ్మ స్వర్గస్తులైనారు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి ఐదు 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ.గ్రామ శాఖ అధ్యక్షుడు పీసరి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు వల్లమల బిక్షపతి సీనియర్ నాయకులు సోమిరెడ్డి నరసింహ చిగురి పాపయ్య లక్ష్మయ్య లింగస్వామి ఖలీల్ ధర్మయ్య చిరిక ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఘనంగా నివాళు లర్పించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువరు ప్రజాప్రతినిధులతో కలిసి కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు స్వర్గీయ కలాంని స్మరించుకున్నారు. ఒక శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో, అంతరిక్ష పరిశోధనా రంగంలో కలాం చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని అయన పేర్కొన్నారు. తన రచనలతోనూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు దొడ్ల నరసయ్య యాదవ్, అచ్చంపేట పట్టణ అధ్యక్షులు కటకం రఘురాం,అంతటి మల్లేష్,వార్డ్ కౌన్సిలర్లు గౌరీ శంకర్,ఆకుల వెంకటేష్, ఐ.ఎన్.టి.యు.సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మైనార్టీ మండల అధ్యక్షులు రఫీ, ఐ.ఎన్.టి.యు.సి అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎం.డీ గౌస్ పాష,అచ్చంపేట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజా,ఉపాధ్యక్షులు విష్ణు,యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనోదిన్,రమేష్ గౌడ్,శ్రీశైలం,శాబుద్దీన్, సుధాకర్(బాబు),లక్ష్మణ్,ఖాజా,హుస్సేన్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేద పాఠశాలలో ఘనంగా మినీ బోనాలు



సంబరాలు చేసుకున్న పిల్లలుప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 27/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మినీ బోనాల పండుగను శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని నెత్తిపై ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిలియంగా బోనాలు నిర్వహించుకుంటమని బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు వేద , ప్రియాంక, సల్మా, కీర్తి రెడ్డి, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫస్ట్ తెలంగాణ స్టేట్ గట్కా చాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)




మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడా గ్రామం లోని సంజీవని పార్కులో గట్కా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా లో భాగంగా ఫస్ట్ తెలంగాణ స్టేట్ గట్కా ఛాంపియన్షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొన్న వారందరినీ అభినందించారు, అలాగే ప్రతి తల్లిదండ్రులు యొక్క పిల్లలకు ఇలాంటి శిక్షణ ఇప్పించాలని దీని ద్వారా మానసికంగా మరియు శారీరకంగా పిల్లలు దృఢంగా ఉంటారని, ముఖ్యంగా ఈ గట్కా పోటీల్లో బాలికలు పాల్గొనడం మెచ్చుకో దగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ అనేది చాలా ముఖ్యమని మరి అదే విధంగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గట్కా అసోసియేషన్ కి తెలియజేశారు. అనంతరం గట్కా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, కొండ హేమంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మారుతి రెడ్డి, రావుల శివ, నగేష్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి..

వలిగొండ జులై 27 ప్రజా గొంతుక ప్రతినిధి



2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను అడ్డగించిన సిపిఎం నాయకులు రైతులు..వలిగొండ మండల కేంద్రంలో.శనివారం రోజున సిపిఎం 'పోరుబాటలో' భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా గౌరెల్లి- భద్రాచలం భూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సిపిఎం నాయకులు రైతులతో కలిసి అడ్డుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ మండల పరిధిలోని గౌరెల్లి- భద్రాచలం మరియు త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో అనేకమంది పేదల,చిన్న సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి ఇచ్చే పరిహారం కేవలం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఇవ్వడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే బహిరంగ మార్కెట్లో భూములకున్న విలువను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతులను విడదీస్తూ వారిని ఐక్యం కాకుండా ఒకేసారి నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించకుండా కేవలం రెండు,మూడు గ్రామాలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారిని మోసం చేస్తుందని రైతులందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఒక గ్రామంలో ఉన్న భూములకు ఒకే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ధర లేదని దీనివల్ల ఒకే గ్రామంలో రైతులు రెండు మూడు రకాల పరిహారాన్ని అందుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి బహిరంగ మార్కెట్ ధర ప్రకారం మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు లేదా ప్రభుత్వం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ భూమికి,భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా ముంచే ఈ చర్యలను వెంటనే మానుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు నిర్వాసితుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం చీర్క శ్రీశైలం రెడ్డి కలకూరి రామచందర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వాకిటి వెంకటరెడ్డి,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్,కల్కూరి ముత్యాలు,భీమనబోయిన జంగయ్య, నాయకులు దొడ్డి బిక్షపతి,దయ్యాల సత్యరాములు,కొమ్ము స్వామి,వేముల నాగరాజు, కందకట్ల సాయి రెడ్డి, బందారపు ధనంజయ, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, నారి రామస్వామి,వేముల లక్ష్మయ్య,ఉంద్రాటి పాపయ్య,ఆలకుంట్ల నరసింహ,మారబోయిన ముత్యాలు,పోలేపల్లి పెద్ద స్వామి, సలిగంజి మురళీకృష్ణ,ఇమ్రాన్,రైతులు, నిర్వాసితులు పాల్గొన్నారు

# రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్...

## భారీ వర్షాలు..



తెలంగాణలో భారీ వర్షాలు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో ముసురు కురుస్తోంది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.ప్రాజెక్టులు నిండు కుండగా మారాయి. అయితే ఇప్పట్లో వర్షాలు తగ్గేలా కనిపించటం లేదు. తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా హెచ్చరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, ఖమ్మం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30- 40 కి.మీ వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితేనే బయటకు వెళ్లాలని.. చెట్ల కిందకు వెళ్లరాదని అధికారులు సూచించారు.

# గుంతల మాయంగా మారిన తవక్లాపూర్ రోడ్డు



ఎన్నో ప్రభుత్వాలు మారిన రోడ్డు మారకపోయేఎన్నో ఏండ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులుఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవాలని ప్రజల ఆవేదనప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండలం నగార దుబ్బ తండ నుండి తవక్లాపూర్ గ్రామానికి వెళ్లే మార్గ మధ్యలో ఉన్నటువంటి మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్డు గుంతలు మయంగా మారడంతో ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏనమల నవీన్ అన్నారు రాత్రి వేళలో మట్టి రోడ్డుపై ప్రయాణించాలంటే పరలోకానికి వెళ్లాల్సిందేనని ఆయన అన్నారు రోడ్డుపై ప్రయాణికులు ప్రయాణించాలన్న ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఎక్కడ ఏ గుంత ఉందో తెలియదని అన్నారు గత ప్రభుత్వంలో రోడ్డు శాంక్షన్ అయిందని శిలాఫలకాలు నిర్మించి ఘనంగా ఓపెన్ చేశారు కానీ ఇంత వరకు రోడ్డు వెయ్యలేదు గత ప్రభుత్వంలో శిలాఫలకాలకి పరిమితం అయింది కావున ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే బాలునాయక్ చొరవ తీసుకొని బీటీ రోడ్డు వెయ్యాలని అన్నారు.

# డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న పెద్ద మిడిసిలేరు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో200 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలునిర్వహించారు.ఇద్దరికి జ్వరం రక్త పరీక్ష చేసి చికిత్స చేయడం జరిగినది.మలేరియా లేదు.50 మంది విద్యార్థినిలకు చర్మ సమస్యలు,జలుబు వంటి వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది.కాచి చల్లార్చిన నీటిని త్రాగ వలెను.కిటికీలకు దోమలు రాకుండా జాలీలు అమర్చాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకళ,డి.పి.ఎం.ఓ సత్య నారాయణ,హెచ్.ఈ.ఓ బాబురావు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ దీప్తి మౌనిక,హెల్త్ అసిస్టెంట్ లు సుబ్బారావు,వీరమ్మ,ఆశా కార్యకర్తకుమారి,వార్డెన్ రాధ, హాస్టల్ ఏ.ఎన్.ఎం మౌనిక తదితరులుపాల్గొన్నారు.

# ఊరు పుట్టుకను చెప్పే చిహ్నాం బొడ్రాయి - శ్రీరాములు అందెల



మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి , మీర్పేట్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, మద్ది ధర్మారెడ్డి, గురుజన్ గణేష్ గౌడ్, ఎండి నయీమ్, రంగనాథ్, గుజ్జుల పద్మారావు, లొద్దిల కృష్ణ, మద్ది జనాత్ రెడ్డి, మద్ది జైపాల్ రెడ్డి, ఆదిల్ల పురుషోత్తం, గోపాల్ యాదవ్, చంద్రయ్య యాదవ్, బాబు యాదవ్, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, నిఖిల్ సింగ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం లో బిక్షమెత్తిన ఉద్యమ కళాకారులు

వరంగల్, జూలై 27 (ప్రజా గొంతుక):



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటం లో ముందు నిలిచి ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉద్యమ కళాకారులు నేడు రోడ్డున పడి బిక్ష మెత్తుతున్నారు. అమర వీరుల తర్వాత స్థానం కళాకారులదే అన్ని నమ్మిచ్చి మోసం చేసిన కెసిఆర్ దొర పదేళ్ల పాలనలో కళాకారుల జీవితాలను ఆగం జేసిండు ఈ దొర పాలన... మాకు వద్దు అంటూ దొర రాజ్యానికి వ్యతిరేకంగా పాట పాడి దొరకు బుద్ధి చెప్పుంద్రు కళాకారుల గోస తెలిసిన ఇందిరమ్మ రాజ్యం కోసం పాటలు పాడింద్రు రాజ్యాన్ని తెచ్చింద్రు కళాకారులూ.. కాంగ్రెస్ పాలన రాకముందే ఇప్పుడు ఉన్న ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే మూడు నెలలకే మీకు టిఎస్ఎస్ లో ఉద్యోగాలు ఇస్తాను అన్నారు. మూడు నెలలు పోయి ఎనిమిది నెలలు అయినా కళాకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ప్రభుత్వం ఏర్పాటయిన నుండి నేటి వరకు అనేక సార్లు కలిసిన కళాకారులను కనీసం పట్టించుకునే నాథుడే లేడు అందుకే కళాకారులు నేడు రోడ్డు ఎక్కడం జరిగింది. అయ్యా ముఖ్యమంత్రి గారు కళాకారుల పాటలతోనే తెలంగాణ రాష్ట్రము వచ్చింది. ఈ రాష్ట్రము లో ఉన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చెయ్యండి. టిఎస్ఎస్ లో ఉద్యోగాల సంఖ్య పెంచండి ఉద్యోగం ఇవ్వని వారికి ఉపాధి చూపండి ఎస్సీ, బీసి మైనార్టీ కార్పొరేషన్ ల మాదిరిగా కళాకారుల కోసమే ప్రత్యేకంగా ఒక్క కార్పొరేషన్ ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్ క్రింద పది లక్షల వరకు రుణాలు ఇవ్వాలి. వయస్సు పై పడిన కళాకారులను ఉద్యమ కళాకారులు గా గుర్తించి ఇరవై వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి కళాకారులు ప్రభుత్వనికి నిరసనగా బిక్షాటన చెయ్యడం జరిగింది. వర్షాన్ని కుడా లెక్కచేయ్యకుండా ముఖ్యమంత్రి కి మా బాధలు తెలియాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అంటూ నినాదాలు చేస్తూ.. వచ్చి పొయ్యే వాళ్లకు దుకాణధారలకు కరపత్రాలు పంచుతూ.. పాటలు పాడుతూ..బిక్షాటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సకలకళ సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్, వరసత్వ కళల సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే రాజు, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షుడు బిర్రు సురేందర్, గుండెకారి సునీల్, పోలేపాక రమేష్, బరుపట్ల రవి, మహబాద్ అశోక్, తండా సదానందం, రవిరాజ్, రజినీ కాంత్, రాజు, తాటికాయల కృష్ణంరాజు, అర్జున్ సేవాగ్, శివ, రంగన్న, రమ, వైద్యుల రజిత, డప్పు కార్తీక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పాత చర్ల,అంబేద్కర్ నగర్ లో డ్రైనేజీ పూడికలు తీయించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పడకేసిన పారిశుధ్యం - విజ్రుంభిస్తున్న విష జ్వరాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్ల, అంబేద్కర్ నగర్ గర్ల్స్ హాస్టల్ పై భాగం నుండి ఇరువైపులా ఉన్న డ్రైనేజీ పూడికను తీయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు నిండిపోయి ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని,దీని కారణంగా ప్రజలు విష జ్వరాలతో తీరని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఇట్టి విషయంపై ప్రజలు అధికారులకి విన్నవించుకున్న ఇంతవరకు ఆ సమస్య పరిష్కరించకపోవడం కాకుండా అసలు అంబేద్కర్ నగర్ వచ్చి చూసే పరిస్థితి కనిపించడం లేదు,స్వతంత్రం వచ్చి 70 ఏళ్ళు దాటినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు మా సమస్యలు మా బతుకులు మాత్రం మారడం లేదు ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే డ్రైనేజీ పూడికలు ఇరువైపులా తీయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి మా ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.గర్ల్స్ హాస్టల్ ఇరువైపులా తాటి చెట్లు వరిగి ఉన్నాయి అవి ఎప్పుడు విరిగి ఇళ్ళ మీద పడతాయో అని ప్రజలు భయభ్రాంతులకు గురై ఉన్నారు.తక్షణమే ఆ తాటి చెట్లను తొలగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆయన అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పి డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కా వెంకటేశ్వరరావు,చింతల భాస్కర్,మంచాల సాంబయ్య, కాటా రామయ్య,మైబూబు,చింతల చంద్రం,డోలి కృష్ణయ్య,చింతల రాంబాబు,చింతల రంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య బోనాల ఉత్సవాలలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో ఈరోజు కాటమయ్య బోనాల సందర్భంగా ఘట్టాలు మరియు బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ . ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునిత శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, సాకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మర్రి అంజి రెడ్డి, పాలుబాయ్ లక్ష్మణ్, పాలుబాయ్ అశోక్, నిమ్మల రవికాంత్ గౌడ్, రమేష్ గౌడ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ లో బోనాల సంబురాలు..

జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ అలరాజు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని స్థానిక గీతాంజలి హై స్కూల్ జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండ పై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయినీలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా సెట్టింగ్ లో అమ్మవారిని ఉంచి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాల మొక్కలు చెల్లించారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయినీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ అలరాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్తతరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి హై స్కూల్ ఇన్చార్జ్ సనా మెహ్రా, జియన్ఆర్ ఆదిత్య స్కూల్ ఇన్చార్జి గౌస్,రమేష్,నరేష్, ఉపాధ్యాయ,బృందం విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ నిబంధనను తొలగించండి

-బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి



వరంగల్, జూలై 27 (ప్రజా గొంతుక):ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని, బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మంది పిల్లలు ఉన్న అభ్యర్థులను పోటీకి అవకాశం కల్పించారని, తెలంగాణ రాష్ట్రంలోను మున్సిపల్ ఎన్నికల్లో ఈ పరిమితిని తొలగించారని గుర్తు చేశారు. ప్రభుత్వ%శీ% స్పందించి పంచాయతీరాజ్ ఎన్నికల్లో కూడా ఈ నిబంధన తొలగి%శీ%చాలని కోరారు.

# నల్ల బెల్లం పటికి పట్టివేత ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సమాచారం మేరకు గొట్లకొండ గ్రామ శివారు దూద్య తండలో అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లం పట్టికి , మాలి సన్నాఫ్ బాలాజీ, చంద్రు ఇంటి వద్ద ఎనిమిది క్వింటాళ్ల నల్ల బెల్లం 10 కేజీల పట్టికి స్వాధీనం చేసుకున్నారు జాటోత్ బిక్షపతి వద్ద బెల్లం పటికి కొనుగోలు చేసినట్టు బాలాజీ తెలిపాడు మాలి బాలాజీ, జాటోత్ బిక్షపతి , సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# ప్రమోషన్లు ఇవ్వాలని నిరసన తెలిపిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మోడల్ స్కూల్ నందు గత 11 సంవత్సరాలుగా బదిలీలు ప్రమోషన్స్ లేక ఇబ్బందులు పడుతున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తక్షణమే ప్రమోషన్స్ తో కూడిన బదిలీలు జరపాలని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఉదయశ్రీ , మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తెలంగాణ ఆదర్శ పాఠశాల నెక్కొండ, శ్రీధర్, వెంకయ్య, రాజు, పద్మావతి ,దీప్తి, శ్రీ సుధా, పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న యువత



గోపాల్ పేట:- మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీలో నల్లవోతుల ఈశ్వరయ్య (70) గత కొన్ని రోజుల నుండి అనారోగ్య%శీ% తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న బంగారమ్మ గడ్డ యూత్ సభ్యులు తమ వంతుగా సహాయంగా 15,000/- రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకి అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు మృతుడికి మనవడు భాస్కర్ మనవరాలు లావణ్య మాత్రమే ఉన్నారు కుటుంబానికి పెద్ద దిక్కు గా ఉన్న తాత మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి

# పెద్దపులినాగారం గ్రామంలో ఫామ్ హౌస్ గ్రాండ్ ఓపెనింగ్

యువ యంగ్ లీడర్ శ్రీపాల్ రెడ్డి

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీపాల్ రెడ్డి ఫామ్ హౌస్ గ్రాండ్ ఓపెనింగ్ చేయడం జరిగింది పెద్ద గోల్కొండ అవుటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 15 నుండి మూడు కిలోమీటర్ల దూరంలో చుట్టూ పొలాల మధ్యలో అందమైన వాతావరణంలో యొక్క ఫామ్ హౌస్ పచ్చని వాతావరణం లో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మించడం జరిగింది ఎవరైనా సరే బుక్ చేసుకునే వాళ్ళు ఈ నెంబర్ ని సంప్రదించండి:- 9963858400



# కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న గ్రామాలను ఆదుకోవాలి:

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం,గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం డివిజన్లో గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆహార సౌకర్యాలకు,వైద్యానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను తక్షణమే ఐటిడిఏ పిఓ,కలెక్టర్ పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం డివిజన్ వెంకటాపురం,వాజేడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలు కొన్ని ఏజెన్సీ మండలాలు పూర్తిస్థాయిలో రాకపోకలు బంద్ అయినాయి.కొన్ని గ్రామాలకు మండల కేంద్రాలకు మధ్య బ్రిడ్జిలు లేకపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. దశాబ్దాలుగా గర్భిణీ స్త్రీలు మరణించిన చరిత్ర కూడా ఉందని గుర్తు చేశారు. ఏప్రిల్, మే నెలలో మేము ఒకటి పత్రిక పరంగా విడుదల చేశాం.చర్ల మండలంలోని ఒక గ్రామాన్ని నివాస గృహానికి తరలించారు,వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా పాలకుల విఫలమయ్యారు.చర్ల, దుమ్ముగూడెం,వెంకటాపురం,వాజేడు మండలాలకు కనీస సౌకర్యాలు,వైద్య సౌకర్యం ఎంతమంది డాక్టర్లని కేటాయించాలని ఫాలో అవుతున్నారని ఆయన తెలియజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ ఆదివాసి ప్రజలే ఉండడంతో వారికి అన్యం పుణ్యం తెలవదని.ఇప్పటికైనా ఐటీడీఏ పీఓ,కలెక్టర్ జోక్యం చేసుకొని ఏజెన్సీ గ్రామాలలో వైద్య సౌకర్యాలు, కనీస సౌకర్యాలు కల్పించాలని న్యూ డెమోక్రసీ తరపున కోరుతున్నాం అని ముసలి సతీష్ అన్నారు.

# చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ను ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ చౌటుప్పల్ అధికారి కి చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 50 ద్వారా రామన్నపేటలో ఏర్పాటు చేస్తున్నటువంటి సీనియర్ సివిల్ జడ్జి కోర్టును రద్దుచేసి చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వం నియమాకాలు మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని అన్ని శాఖల డివిజన్ కార్యాల యాలతోపాటు రెవెన్యూ డివిజన్ మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మల్లేష్ తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీ, ఆర్ శంకరయ్య గుజ్జుల సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ కట్ట కృష్ణ ఎస్సీ మోర్చా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ లగ్గోని పాండు కొండూరు దుర్గయ్య కైరంకొండ అశోక్ జిల్లా అధికార ప్రతినిధి కాయితీ ముత్యాలు ఓబిసి అధ్యక్షులు తాటి శ్రీనివాస్ మిర్యాల రవి తేలుకుంట్ల శ్రీధర్ కోశాధికారి పోలోజు శ్రీధర్ బాబు దాసోజు బిక్షమాచారి పి నర్సిరెడ్డి కాసుల వెంకటేశం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

రాయికల్ మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన ఎస్పి జగిత్యాల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న రాయికల్ మండలంలోని జగన్నాథపుర్, నాయకపోడు గ్రామం మరియు బోర్నపల్లి బ్రిడ్జి, గ్రామాలను సందర్శించి, ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గోదావరి నది మరియు కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పుడు పోలీస్ శాఖ తరుపున ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటామని గ్రామస్థుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్థులకు భరోసా కల్పించారు భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు ఎస్పీ వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై అశోక్ ఉన్నారు.

# రోడ్లపై కనీసం బైకు వెళ్లే పరిస్థితి కూడ లేదు...

అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం గూడెం గ్రామంలో వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్లకు ఇటీవల పెద్దపెల్లి ఎమ్మెల్యే ఐదు లక్షలు మరమ్మత్తుల కోసం మంజూరు చేయించగా పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు ఆ రోడ్లపై కనీసం బైకు వెళ్లే పరిస్థితి లేదు. పూర్తిగా బురదమయం కావడంతో జారిపడి కొందరికి గాయాలు కూడా అయ్యాయి.ఈ పనిని నిరసిస్తూ గూడెం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై వరి నాట్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, మాజీ గ్రామ సర్పంచ్ ఉష్క మల్ల చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రేగుల సంపత్, కుల కాని సతీష్, తిప్పారపు రాజేందర్, రఘుపతి, బెదిగం ముని, బుడిగె కుమారస్వామి, ఇటికాల ప్రవీణ్, కటుకూరి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలోఘనంగా బోనాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని కృష్ణవేణి స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగాఘనంగా బోనాలుఉత్సవాలునిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థులుసంప్రదాయ చీరకట్టుతోఅమ్మవారికిబోనం సమర్పించారు పోతురాజుల వేశధారణలువిద్యార్థులుసామ్స్కృతిక కార్యక్రమములోఅందరిని అలరించారు.ఈసందర్భంగా పాఠశాలలోజరిగినకార్యక్రమంలో వివిధ పాటలకు నృత్యాలు చేసివిద్యార్థులుఅందరినిఅలరించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్మెన్నీమ్మల లక్ష్మారెడ్డి పాఠశాల ప్రధానో పాధ్యాయులుఉపాద్యాయులు,తల్లిదండ్రలుపాల్గోన్నారుజి

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లనే %ణ%8 కాలువకు కు నీళ్లు రాకపోవడం



కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి భూరిజర్వాయర్లులో మోటార్లు స్టార్ట్ చేసి రెండు రోజులైనా, మెయిన్ కెనాల్ నిండుగా పారుతున్న గాని, %ణ%8 కాలువకు సాగునీరు ఇవ్వడం లేదు. తో ఈ కాలువ నీటి మీద దాదాపుగా 6 మండలాలు 25 గ్రామాలకు పైగా రైతులు ఆధారపడి వ్యవసాయం చేయడం జరుగుతుంది. దాదాపు 23 వేల ఎకరాలు ఆయకట్టు ఉంది, దీనికి సంబంధించి చిన్న చిన్న పనులు ఇంతకుముందు చేయకుండా నీళు వచ్చినాక ఇప్పుడు మరమ్మతులు చేయడం జరుగుతుంది. దీనివల్ల పంటలు వేసే సమయం అయిపోవడం జరుగుతుంది. తర్వాత ఎన్ని నీరు ఇచ్చినా రైతులకు ఇలాంటి ఉపయోగం ఉండదు, గతంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక నెల రోజుల ముందుగానే మొత్తం పర్యవేక్షించి ఏఏ పనులు చేయాలో చేయించేవారు, రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు,కనుక ఎమ్మెల్యే గారు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గారు స్పందించి త్వరగా నీళ్లు విడిపించాలని మనవి అయినను నీరు ఇవ్వని ఎడల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు గోపాల్పేట్ మండల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం చేయక తప్పదు.మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్

## డ్రైనేజీ నిర్మాణా పనులను ప్రారంభించిన మేయర్



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 8వ డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనిలో డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, డీఈఈ జ్యోతి రెడ్డి, నాయకులు వల్లపు సుభాన్ యాదవ్, బంగారి అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం



మనోహరాబాద్ 27జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ హాజరై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు,రానున్న స్థానిక ఎలక్షన్ లపై పట్టు సాధించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వారికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చ అధ్యక్షులు సంఖ్య యాదగిరి,ములుగు మాజీ మండల అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్,మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్,మండల ఉపాధ్యక్షులు కొత్తూరు నరేష్ గౌడ్,వడ్డే సత్యనారాయణ,గ్రామ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,అధ్యక్షులు కొత్తూరు చిన్న మల్లేష్,భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో



విద్యకు బడ్జెట్ పెంచాలని నిరసన ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు బడ్జెట్ లో 7.3 శాతం నిధులను కేటాయించడం విద్యాభిమానులను నిరాశకు గురిచేసిందని విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు రేపాక లింగయ్య, సుభాని,కిరణ్,ఎల్. భద్రయ్య,సి. హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర నిరసన ప్రదర్శనలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా విద్యా రంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాల కు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్ లను నియమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్ వెంకటేశ్వర్లు, ఎం. దశరథ రామారావు, పి. వీరన్న, కె యోగానంద్, పి. వెంకటేశ్వర్లు,సిద్ధిక్ పాషా,జి వెంకటేశ్వర్లు, క్రాంతికుమార్, చర్లపల్లి వెంకటయ్య,నర్సయ్య, కోటయ్య, కరీం, నాగేందర్ నాయక్, భరత్, సింహాద్రి, ఉమర్, జానయ్య, లాలయ్య, రవికుమార్, బిక్షం, నర్సయ్య, ఎం. వెంకన్న, మన్నూరు నాగన్న, ఎస్ ,కె, సైదులు, బాసిత్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పారిజాత నర్సింహారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్ గుల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆషాడ బోనాలు సందర్భంగా బోనాల కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కార్పొరేటర్లు గూడెపు ఇంద్ర సేన, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, నాయకులు మంజుల కుమార్ గౌడ్, సుభాన్ యాదవ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి అబ్దుల్ కలాం



మరికల్ జిహెచ్ ఎం సర్వమంగళ ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం,మరికల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ ఆవరణలో శనివారం రోజున ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిహెచ్ఎం సర్వమంగళ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా నిలిచిన భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని అన్నారు.కలలు కనడమే కాదు అవి సహకారం ఎలా చేసుకోవాలో ఆయన యువతకు వివరించారని సర్వమంగళ చెప్పారు.లక్ష్యం సాధించడానికి యువతకు కావలసిన స్ఫూర్తిని కలాం నింపారని ఆమె గుర్తు చేశారు.అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మరికల్ జిహెచ్ ఎం సర్వమంగళ,ఉపాధ్యాయులు వెంకటయ్య, హన్మయ్య,మల్లప్ప,మల్లయ్య, రాజు,పాండురంగా చారి, విజయ్,శ్రీలక్ష్మి,రత్నమాల, బాలమణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షపతి గౌడ్ కి నివాళులర్పించిన చల్లా నరసింహారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 27 (చిక్కిరి శ్రీకాంత్)

మాజీ అధ్యక్షులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లింగాల బిక్షపతి గౌడ్ స్వర్గీయులైనారు,విషయం తెలియగానే రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు %d% తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే కోదండరాం రెడ్డి ,మీర్పేట్ కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం మాజీ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్త మాజీ కార్పొరేటర్ వజ్రప్రకాష్ గౌడ్ , విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించి ఆత్మ శాంతి కలగాలని భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ధిక సాయం చేసిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి



గోపాల్ పేట:- మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డకు చెందిన నల్లవోతుల ఈశ్వరయ్య (70) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి తెలుపగా వారు ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభయ హస్తం ద్వారా బాధితులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, కేతేపల్లి వెంకటయ్య, ప్రేమ్ కుమార్, తెలుగు బాలయ్య, కొంకలి వెంకటేష్, శివాలు, కవేల రాములు, కొంకలి కృష్ణయ్య, బి.శ్రీశైలం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ తీవ్ర గాయాలు రోడ్డు ప్రమాదంలో...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పెద్ద చెరువు మొదటి తుము మూల వద్ద, బైక్ పై వెళ్తున్న వారిని, వేగంగా వస్తున్న, కార్, ఢీకొనడంతో, బైక్ పై ఉన్న, దానవేణి కుమార్ 35, అతని కుమారుడు, దానవేణి అర్జున్ సాయి 12, పొలంలో పడ్డారు వారికి, తీవ్ర గాయాలవడంతో స్థానికులు గమనించి,108 సిబ్బందికి ఫోన్ చేయగా అంబులెన్స్ రాగానే వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు ఇద్దరికీ కాలులో రెండు ఫ్యాక్చర్లు తండ్రికి నడుము ఫ్రాక్చర్ అవ్వడం జరిగిందని తెలిపారు సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారించి బైక్ మరియు కారు ని పోలీస్ స్టేషన్ కు తరలించారు కారుతో ఢీకొన్న వ్యక్తి, టంగుటూరి రమేష్, క్రషర్ యజమాని మంచిర్యాల, సంబంధించిన వ్యక్తిగా గుర్తించారు,దానవేణి కుమార్ అనే వ్యక్తి, తన దినచర్య, ట్రాలీ నడిపితే గాని సాగని కుటుంబం, నూతనంగా నిర్మించిన డబుల్ రోడ్డు కావడంతో, వాహనదారులు, వేగంగా రావడం జరుగుతుంది, ఏలాంటి ప్రమాద హెచ్చరికల, బోర్డు లేకపోవడం గమనార్హం, ఇప్పటికైనా అధికారులు స్పందించి, మూలమలుపులపై ప్రమాద హెచ్చరిక బోర్డులను, నిర్మించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

మన తెలంగాణ సాంప్రదాయం లో బాగంలో ఆషాఢ మాసం సందర్భంగా సేజ్ హై స్కూల్(సి.బి.ఎస్.ఇ) యశ్వంతపురం జనగామ నందు స్కూల్ ప్రిన్సిపాల్ రోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాలను పోతరాజు వేషధారణతో స్థానిక యశ్వంతపురంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో సమర్పించడం జరుగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



# ఉగ్ర గోదావరి

జలదిగ్బంధంలో దుమ్ముగూడెం మండలం
పలుచోట్ల స్తంభించిన రాకపోకలు
నీట మునిగిన పంట పొలాలు




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, గోదావరి నదికి ఎగువ నుంచి వచ్చే వరద పొట్టెత్తడంతో దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలు జరదిగ్బంధంలో ఉన్నాయి. నీటిపారుదల శాఖ అధికారుల సమాచారం ప్రకారం శనివారం సాయంత్రం నాలుగు గంటలకు దుమ్ముగూడెం వద్ద గోదావరి వరద నీరు 27 అడుగులకు చేరుకుంది. దీంతో మండలంలోని తూరుబాక, రేగుబల్లి, బుర్రవేముల, ప్రాంతాలలో గోదావరి వరద నీరు రహదారిపై చేరడంతో భద్రాచలం నుండి దుమ్ముగూడెం మండలానికి రాకపోకలు స్తంభించిపోయాయి. పర్ణశాల, సున్నం బట్టి గ్రామాలకు కూడా నిలిచిపోయాయి. అదేవిధంగా పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో, వరి, పత్తి పంటలను సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అదేవిధంగా మండల అధికార యంత్రాంగం వరద ఉధృతి ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ, వరద ప్రభావాన్ని పరిశీలిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గోదావరి కరకట్ట బుంగపడిన ప్రదేశాలలో ఇసుక బస్తాలతో రక్షణ చర్యలు చేపట్టారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు కూడా మండలంలో వరద ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, ముంపు ప్రాంత ప్రజలకు సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నాయి.మండలంలోని ముంపు ప్రభావిత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. తాసిల్దార్ మణిధర్, సీఐ అశోక్, ఎంపీడీవో ముత్యాలరావు, వైద్యాధికారులు డాక్టర్ రేణుక రెడ్డి, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ సుభాష్, ఇరిగేషన్ ఏఈ రాజ్ సుహాస్, విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి నవీన్ కుమార్, ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యతో పాటుగా పంచాయతీ కార్యదర్శులు, అధికార యంత్రాంగం ముంపు వాసుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ కనపరిచారు. వరద సహాయక చర్యల్లో భాగంగా ముంపు ప్రభావిత బాధితులకు ముందస్తుగా పునరావాస కేంద్రాలను సిద్ధపరిచారు. మండలంలోని అధికార యంత్రాంగం మొత్తం అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తూ, వరద ప్రభావాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## రైతులకు మన పరిజ్ఞానం ఉపయోగపడే విధంగా కృషి...







జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
డిప్లొమా కొర్సులు పూర్తి చేసిన డీలర్లకు అభినందనలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

డిప్లమో కోర్సులు మనం నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న వ్యవసాయ విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టపొందిన డీలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్లమో కోర్సులు మనం నేర్చుకున్న పరిజ్ఞానాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు2022-23 సంవత్సరం జిల్లాలో 2 బ్యాచ్ లలో మొత్తం 80 మంది ఇన్పుట్ డీలర్లకు శిక్షణ ప్రారంభించామని, వీరికి 40 వారాలపాటు ప్రత్యేక తరగతులు, 8 వారాలు క్షేత్రస్థాయి సందర్శన ద్వారా శిక్షణ అందించి మార్చి 25 నుంచి మార్చి 28 వరకు తుది పరీక్షలు నిర్వహించి వారికి వచ్చిన మార్కుల ఆధారంగా గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్య పరిశ్రమకు మొండి చేయి

జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ప్రభుత్వం మత్స్య సహకార సంఘాలకు ఉచిత చాప పిల్లలు నాణ్యమైన పిల్లలు రాకపోవడంతో అదేవిధంగా విపరీతమైనటువంటి బుర్కా మెరిగ రావడం వల్ల సరి అయినటువంటి టైంలో చాపలు అభివృద్ధి చెందడం లేదని అందువలనే ప్రతి సంఘానికి సంబంధించిన పారితోషకం వారి అకౌంట్లో వేస్తే సంఘం తరఫున ఇంకా కొన్ని డబ్బులు సమకూర్చుకొని నాణ్యమైన రఘు బంగారు తీగ బొచ్చ గ్యాస్ కట్ మొదలైన నాణ్యమైన పిల్లలను తెచ్చుకొని సంఘాలను అభివృద్ధి చేసుకుంటామని మత్స్య సహకార సంఘ జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చాప పిల్లలు నాసిరకంగా అదేవిధంగా అనేక రకాల బుర్కా మెరిగ రావడంతో అది చెరువులో ఉన్న రఘు బొచ్చ గ్యాస్ కట్ బంగారు తీగ ఇలాంటి చాపలను పెరగనివ్వడం లేదని బురకనే చాప మూడు నెలలకు ఒకసారి పిల్లలను ఉత్పత్తి చేస్తదని అదే చాప ఇతర పిల్లని తినేసి మత్స్య సంపద విపరీతమైనటువంటి నష్టం చేస్తుందని ఈ సంవత్సరం ఏ చెరువులో చూసిన విపరీతంగా ఈ బురకను మత్స్యకారులు వదిలేస్తే చెరువులని కంపు పట్టిపోయినాయి అని అలాంటి కల్తీ చాపల వల్ల మత్స్యకార సంఘాల కుటుంబాలు విపరీతంగా నష్టపోతున్నారని అన్నారు వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి ఉచిత చాప పిల్లలకు బదులు దానికి సంబంధించిన అమౌంటు సంఘాల అకౌంట్లో వేస్తే నాణ్యమైన చేప పిల్లలు తెచ్చుకొని సంఘాలను అభివృద్ధి చేసుకుంటామని మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చెట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్యకారులకు విస్మరించిందని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్య పరిశ్రమ మొండి చేయి చూపిందని రాష్ట్రంలో ప్రభుత్వం రావడానికి మత్స్యకారులే ప్రధాన కారణమని దాన్ని విస్మరించి మత్స్యశాఖకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు అదేవిధంగా ఎంతోమంది మత్స్య కార్మికులు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్య శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తారని ఎదురు చూశామని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపించడం చాలా విచారకరమని అన్నారు బడ్జెట్లో నిధులు కేటాయించి కొత్త పథకాలు ప్రవేశపెడతారని కలలుగన్న మత్స్య కార్మికులకు నిరాశ మిగిలిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మత్స్యకారులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# చనిపోయిన కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ




వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆదేశానుసారం
కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఏనుమాముల రెవెన్యూ గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సౌరం అభిలాష్

వరంగల్, జూలై 27 (ప్రజా గొంతుక):శనివారం వర్ధనపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమముల (రెవిన్యూ గ్రామం)లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దామెర భాస్కర్ తల్లి దామెర మాణిక్యమ్మ అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ఏనుమాముల రెవెన్యూ గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్, ఉపాధ్యక్షుడు దామెర ఆనందం, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షులు పస్తం శంకర్ సహకారంతో 50 కిలోల బియ్యం అందించడం జరిగింది.

# అందరివాడు మిర్యాల రామకృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 27 ప్రజా గొంతుక ప్రతినిధి




రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో అకస్మికంగా మృతిచెందిన ఫోటోగ్రాఫర్ మిర్యాల రామకృష్ణ (38) గ్రామంలోని ప్రజలందరిలో తలలో నాలుకలా వ్యవహరించేవారని, అందరితో మంచిగా మాట్లాడుతూ మృదుస్వభావిగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయనకు స్నేహితులు కూడా ఎక్కువే. అలాంటి రామకృష్ణ ఆకస్మికంగా మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామం ఉలిక్కిపడింది. రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో మిర్యాల రామకృష్ణ.కుటుంబ పెద్ద ఆకస్మికంగా మృతి చెందడంతో చిన్నపిల్లలు ఉన్న ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డు మీద పడింది. కన్నీరు పెట్టని కుటుంబం.. వేదన పడని వ్యక్తి లేరని చెప్పొచ్చు. అలాంటి ఆ కుటుంబాన్ని సోషల్ మీడియా ఆర్థికంగా ఆదుకొని ఆర్థిక భరోసాను కలిగించింది. భవిష్యత్తుపై ఆశను నింపింది. రామకృష్ణ మృతి చెందడం ఆ కుటుంబం రోడ్డున పడ్డ విషయాన్ని గమనించిన స్నేహితులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి ఒక ఆలోచన చేసి సోషల్ మీడియాలో రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని ఒక ప్రకటన చేయడంతో చేసిన ఐదు రోజుల్లోనే నాలుగు లక్షల రూపాయలు, దశదిన కర్మ రోజు వరకు సుమారు 10 లక్షల రూపాయలు క్లాస్మేట్స్,పూర్వ విద్యార్థులు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు, మానవతావాదులు అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. 100 రూపాయలు నుండి మొదలుకొని ఎవరి శక్తి మేరకు వారు సుమారు 700 భాగస్వాములు అయ్యి ఎవరికీ తోచిన విధంగా వారు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఇలాంటి సంఘటనలు ఏ గ్రామములో జరిగిన ఆ కుటుంబాలను ఈ రకంగా నిలబెట్టవొచ్చు అని సమాజానికి ఒక స్ఫూర్తి రామకృష్ణ కుటుంబాన్ని నిలబెట్టిన మానవత వాదులు నిరూపించారు ఇట్టి డబ్బులు వారి కుటుంబ సభ్యులకు చెక్కులు రూపేణా అందించటం జరిగింది...ఈ కార్యక్రమంలో నాయకులు రాపోలు నరసింహా,పున్న జగాలు,అప్పం లక్ష్మి నర్స్, బడుగు రమేష్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి,అప్పం రామేశ్వరం, సిరిగిరెడ్డి నరసింహా రెడ్డి,గోశిక చక్రపాణి,రాపోలు బలరాములు,గంజి రమేష్,పున్న వెంకటేశం,రాపోలు యాదగిరి,రాపోలు రమేష్, ఏళ్ళ మధుసూదన్ రెడ్డి,సాయని శేఖర్,పున్న శ్రీనివాస్, పున్న వేణు,కొంగరి బాలరాజు,రాపోలు స్వామి,రాపోలు చెన్నయ్య,రాపోలు రాజా శేఖర్,తాటి మహేందర్,అప్పం గోయల్,పున్న వెంకటేశం మిరియాల యాదగిరి,కొంగరి శ్రీనివాస్,దొంత యాదగిరి దోర్నాల యాదగిరి,గంజి జగదీశ్ తదితరులు పాల్గొన్నరు

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి::జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

**అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు.**

**ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**



ములుగు జులై 27: విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.శనివారం కన్నాయిగూడెం మండలం కంతాన్‌పల్లి 2వ లోలెవల్ వంతెన, గోవిందరావుపేట మండలం లోని, రాఘవపట్నం దయ్యాల వాగు వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కల్పించాలని అధికారులను సూచించారు.గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయ మయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కొరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, ట్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, ఆర్ %ర% బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకో వాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు.గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు.గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి.వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 2 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.సాయక చర్యలు జిల్లా యంత్రాంగమంతా అప్ర మత్తంగా ఉన్నారని ప్రజలు సహకరించాలని,ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయ మైయ్యే ప్రాంతాల సమస్య కు, సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనా రాయణ, తహసిల్దార్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఐటీఐ అభివృద్ధికి పకడ్బందీ చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలోని ఐటీఐ కేంద్రం అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి ఐ టి ఐ ను ఆసాంతం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఐటిఐ లకు అనుసంధానంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనుల పురోగతి, ఐటిఐ కోర్సులు, యూనిట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, క్యూ.సి.ఐ గ్రేడింగ్, ఐటిఐ కేంద్రానికి ప్రస్తుతం ఉన్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి ఐటిఐ లో 9 ట్రేడ్ లు, 22 యూనిట్ల ఉన్నాయని, దాదాపు 472 మంది విద్యార్థులు చదువుతున్నారని ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం కులుస్తున్న వర్షాలు నేపథ్యంలో కాంపౌండ్ వాల్ కొంత దెబ్బతిందని, అదేవిధంగా ఐటిఐ సెంటర్లో రా మెటీరియల్, ఎక్విప్మెంట్ కొరత సమస్య ఉందని వీటి అధిగమించేందుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి లోని ఐటిఐ సెంటర్ కు క్యూ.సి.ఐ 8.5 గ్రేడింగ్ ఉందని, దినిని మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిఐ కేంద్రాల ద్వారా యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఐటిఐ కేంద్రం సమర్థవంతంగా నిర్వహించాలని, ఐటిఐ సెంటర్ నిర్వహణ అవసరమైన రా మేటిరియల్, ఇతర సమస్యల పరిష్కార ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిఐ కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐటిఐ ప్రాంగణంలో నాటే మొక్కల సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఐటిఐ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బి.వెంకట రెడ్డి, శిక్షణ అధికారులు జి శ్రీనివాసరావు మల్లికార్జునరావు దత్తాత్రేయ, ఇతర సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...



అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, సింగరేణి విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామంలో సేకరిస్తున్న సామాజిక ఆర్థిక సర్వే నివేదికల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. వేల్గల్ పహాడ్ అటవీ భూములు సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగిరి మండల తహసిల్దార్ రాం చందర్ రావు, నాయబ్ తహసిల్దార్ మానస, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ జ్ఞాపకార్ధం సిపిర్ "పునర్జన్మ" పేరుతో అవగాహన...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి శనివారం డా. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్, మాజీ రాష్ట్రపతి జ్ఞాపకార్ధం సిపిర్ కార్డిపుల్మనరీ రెసుసిటేషన్ డే గా గుర్తించినందున "పునర్జన్మ" పేరుతో అవగాహన కార్యక్రమాన్ని సమావేశ మందిరం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించామని డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి, పెద్దపల్లి అన్నారు. ఈ కార్యక్రమములో ఆకస్మికంగా గుండె ఆగిన వారికి సిపిర్ తో పునర్జన్మ ను కల్పించవచ్చుని అన్నారు. ఇందులో బాగంగా డా. శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారిచే లైఫ్ సేవింగ్ టెక్నిక్ సిపిర్ అంటే హృదయ శ్వాస కోశ పునర్జీవనం చేయుటకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జిల్లా వ్యవసాయ శాఖ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బందికి అవగాహాన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమములో ఆదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, డా. అభినయ్, యం.ఎల్.హెచ్.పి. యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో, శ్రీ యం. ప్రతాపరెడ్డి, ఉమా మహేశ్వర్, సిహెచ్.ఒలు, రాజేశం, ఎన్.సి.డి. కో-ఆర్డినేటర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ వికేంద్రీకృత గోడౌన్ ను ప్రారంభించిన, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 27:శనివారం గోవిందరావుపేట మండలం లోని, ఆధునిక వ్యవసాయ గోదాం మార్కెట్ యార్డు లో సి ఎం ఆర్ వికేంద్రీకృత గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ కింద సిఎంఆర్, బియ్యం రైస్ మిల్లర్ల ద్వారా పంపిణీ చేయబడినవి, వికేంద్రీకృత గోదాం నందు అనుమతించటం కొరకై ఇట్టి గోదామును ప్రారంభించడం జరిగినదని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి. ఎం. డిసిఎస్ఓ రాంపతి, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేట నుండి రాగం తండా అజ్జిన తండకు వెళ్లే రోడ్డు మరమ్మతులు చేయాలి

బి యస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బాణవత్ సుధాకర్ నాయక్



ప్రజా గొంతుక/మర్రిగూడ: గట్టుప్పల మండలం అంతంపేట గ్రామం నుండి రాగం తండా అజ్జినా తండాకు వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికి పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారి చిత్తడిగా మారిన రోడ్డును బి యస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బాణావత్ సుధాకర్ నాయక్ పరిశీలించినారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్డు వేస్తాం, బస్సు సౌకర్యం కల్పిస్తాం అని మాయ మాటలు చెప్పినా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా గిరిజన తండాలకు సరైన రోడ్లు వేయటంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు. అంతంపేట నుండి రాగం తండా అజ్జిన తండకు వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికే పూర్తిగా దెబ్బ తినడంతో తండాలకు వెళ్లే వాహానాదారులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్పందించి అంతంపేట గ్రామం నుండి రాగం తండా అజ్జిన తండకు వెళ్లే రోడ్డు మరమ్మతులు చేసి బీటీ రోడ్డు వేయాలి కోరారు.

# 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలు తీసుకోవాలి

పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,
ప్రజా గొంతుక ప్రతినిధి పెద్దపల్లి :





రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో డయాల్ 100,112 కాల్స్ పై స్పందన వారి పనితీరు పై జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలిసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ ఉండాలి. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను ఎస్ హెచ్ ఓ లు సందర్శించాలి. శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో డయాల్ 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సత్వర స్పందన, అత్యున్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు. డయాల్ 100,112 హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ 100 కి ఫోన్ చేస్తారని ప్రతి పోలీసులు గుర్తించాలి. డయాల్ 100,112 వచ్చే ఫోన్ కాల్ విషయంలో ఎస్ఐ, సీఐ ఏసీపీ ల పర్యవేక్షించాలన్నారు . డయల్ 100 కాల్స్ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని బాధితులకు అందించిన సహాయాలను సైతం రికార్డు చేయడం జరుగుతుందన్నారు. సిబ్బందికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు ప్రధాన పాత్ర పోషిస్తూ ,సిబ్బందితో కలిసి పట్టణంలలో, గ్రామాలలో డయాల్ 100, 112లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డయాల్ 100 కి కాల్ చేస్తే తాము సురక్షితంగా ఉన్నట్లు అనే భావన ప్రజలలో మరింత పెంపొందించాలన్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచుతూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలన్నారు. డయాల్ 100 కాల్ వచ్చిన తర్వాత పోలీసులు బాధితులను చేరుకునే రెస్పాన్స్ సమయాన్ని తగ్గించాలని, తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.జూ మీటింగ్ లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిధిలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ సిసి అర్బీ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ లు దామోదర్, మధు లు, ఎస్ఐ లు, పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భూత వైద్యం చేస్తానని నమ్మించి, అమాయక ప్రజలను మోసం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట కు చెందిన రేపల్లె తిరుపతి %ం/శీ% హుస్సేన్ అనే వ్యక్తిని దుమ్ముగూడెం పోలీసులు శనివారం పట్టుకున్నారు. సంతాన లేమి కలిగిన వారిని, అనారోగ్యంతో ఉన్న వారిని ఆసరాగా చేసుకుని, దుమ్ముగూడెం మండలంలో గత కొంతకాలంగా తిరుగుతూ ప్రజలను మోసం చేస్తున్నాడు. ఈ క్రమంలో కొన్ని రసాయనాలను వాడుతూ, పసుపులో వాషింగ్ సోడాను కలపగా వచ్చే ఎరుపు రంగును చూపిస్తూ మీ ఇంట్లో భూతం ఉందని, దీనికి సంబంధించిన భూత వైద్యం నేను చేస్తానని, భూతాన్ని తరిమికొట్టేందుకు 5000 రూపాయలు ఖర్చు అవుతుందని, ఈ భూత వైద్యం చేయించకపోతే మీరు అనారోగ్యానికి గురవుతారని అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడు. అదేవిధంగా సంతానం లేని వారిని గమనించి వారికి సంతానం కలగ చేస్తానని నమ్మించి, వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసేవాడు . అతని ప్రవర్తన పై అనుమానం వచ్చిన స్థానికులు మోసగాడని గ్రహించి పోలీసులకు సమాచారం ఇవ్వగా అట్టి వ్యక్తి ని అదుపులోకి తీసుకొని విచారించి, ప్రజలకు అతను చేసిన మోసం వివరించి, తదుపరి ఇట్టి వ్యక్తిని సత్ప్రవర్తన కొరకు దుమ్ముగూడెం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేశారు. ప్రజలు మూడ నమ్మకాలు నమ్మవద్దని. ఇటువంటి అనుమానిత వ్యక్తులు ఎవరైనా మీ గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని దుమ్ముగూడెం పోలీసులు ప్రజలకు సూచించారు.

## వెంకటాపురం తహసిల్దార్ గా లక్ష్మీ రాజయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తహసీల్దారుగా పి లక్ష్మీ రాజయ్యను నియమిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు ఇక్కడ పనిచేస్తున్న వీరభద్ర ప్రసాద్ ను ములుగు జిల్లా కలెక్టరేట్కు బదిలీ చేశారు కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మి రాజయ్యను వెంకటాపురం తహసీల్దారుగా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీలు సంఘాలు కార్యాలయం సిబ్బంది ప్రముఖులు నూతన తహసిల్దార్ లక్ష్మీరాజయ్యకు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మీడియాతో మాట్లాడుతూ,దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నిటికీ ఈ బడ్జెట్ లో అన్యాయం జరిగిందని అన్నారు, విభజన చట్టం హామీలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన సందర్భంలో తెలంగాణను పట్టించుకోలేదని విమర్శించారు కేంద్ర బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని, ప్రజల కోసం పెట్టింది కాదని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా కేంద్ర బడ్జెట్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది కుర్చీ బచావో బడ్జెట్ అని, కేవలం మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టారని అన్నారు.

సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం కల్పించకుండా.. పెట్టుబడిదారులకు మాత్రమే హామీలు ఇచ్చారు, 8 ఎంపీ స్థానాలు గెలిపించిన తెలంగాణ ప్రజలకు తెలిసిందని అన్నారు,

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క సారథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేకూరేలా ఉందని, రైతులను రాజును చేయడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఇది రైతు ప్రభుత్వమని అన్నారు, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాల ప్రజలకుకాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతులకు ఉచిత పంటల బీమా పథకం, త్వరలోనే పింఛన్ల పెంపు, రైతు భరోసా, ఇలాంటి ప్రజా పథకాలతో,ప్రజలకు మేలు జరిగిందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని అన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోతామని అన్నారు.

# బడ్జెట్లో జనగామ కు గుండు సున్నా..



## జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుబెజాడి బీరప్ప.

ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు బేజాడి బీరప్పమీడియా సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో జనగామ నియోజకవర్గానికి కానీ జిల్లాకు కానీ ఇచ్చిన నిధులు ఏమీ లేవు, అని జనగామ ప్రాంత నిరుద్యోగ యువత ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని ఆశించారు, పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు ఉన్నా జనగామ జిల్లాను విస్మరించారు అని,జనగామను పర్యాటకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు, ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రజలపై ప్రేమ లేదు, కాంగ్రెస్ బిఆర్ఎస్ ఆధిపత్య రాజకీయ పోరు వలన జనగామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.కేంద్రం బడ్జెట్లో ఏమిచ్చిందని మాట్లాడుతున్న వారు వాస్తవ విషయాలను తెలుసుకుని మాట్లాడాలిగుండు సున్నా ఇచ్చిందని మాట్లాడుతున్న విలువ 1,50,000 కోట్లకు ఉంటుంది,గ్రామాలలో ఉపాధి హామీ పైసలు గ్రామం మరియు పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లల్లో ఉన్న ఆవాస్ యోజన పైసలు పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్యము తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం, సమ్మక్క సారలమ్మ పేరు మీద గిరిజన యూనివర్సిటీ, పంట నష్టపరియాల అసలు బీమా యోజన, సడక్ యోజన నిధులు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతినెల కేంద్ర ప్రభుత్వం నిధులు, గ్రామాలు కానీ ,పట్టణాలు గానీ, అభివృద్ధి చెందాయి అంటే కేంద్ర ఆర్థిక సంస్థ నరేంద్ర మోడీ ఇచ్చే పైసల తోటి అనే విషయాన్ని మరవద్దు, కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు గొల్ల కురుమలకు క్షమాపణలు చెప్పాలి డీడీలు కట్టించుకుని చెప్పా పెట్టకుండా గొర్రెల పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాలలో నిలదీయాలి, అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలుముల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండం నాగేష్, సందెల రాములు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సురేష్ బాబు, నరేష్, సాయి, తేజ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా కూరాకుల రవి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కూరాకుల రవిని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నునావత్ సుమన్ నాయక్ తెలిపారు. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ గా కూరాకుల సుభాష్, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులుగా మానుపాటి యాదగిరి, చావన్ రమేష్, కోఆర్డినేటర్లుగా ఉపేందర్, రాంనర్సయ్య ,నర్సింలు ,నెంబర్లుగా లక్ష్మణ్, రమేష్ ,హరికృష్ణ లను నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమంలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందున అతని గుర్తించి ఎస్టీ సెల్ మండల అధ్యక్ష పదవిని కట్టబెడుతున్నామని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు నూతన ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తల అభివృద్ధి కోసం మరియు కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరు కలుపుకొని ముందు పోయి పార్టీ అభివృద్ధికి సేవ చేస్తారని తెలిపారు. నా నియమకానికి సహకరించిన, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి ,దాసరి శ్రీనివాస్ రెడ్డి , జంగిలి స్వామి, హరికృష్ణ, అశోకు, కొండయ్య, జంగిటి సిద్ధులు, కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.